సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 277 పేజీలు: 8 మంగళవారం 18-2-2025 వెల: 5/రూ -



**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606




## టోటలైజర్ విధానం తేవాలి

- బూత్‌ల వారీ ఓటింగ్ సరళిని బయటపెట్టరాదు
- ఎన్నారైలకు స్థానికంగానే ఓటేసే విధానం రావాలి
- ఎన్నికల ఫలితాలను జీర్ణించుకోలేక ఈసీపై ఆరోపణలు అన్యాయం
- నేడు పదవీ విరమణ చేస్తున్న సీఈసీ రాజీవ్‌కుమార్ వ్యాఖ్యలు

2లో

# హిందూ ధర్మం విశ్వజనీనం

- అభివృద్ధికి ఆలయాలు ప్రధాన వనరులు
- దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రధాన పాత్ర
- ఆలయాల అనుసంధానానికి ఎక్స్‌పో సహకారం అభినందనీయం
- అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్‌పోలో ఏపీ, మహారాష్ట్ర, గోవా సీఎంలు




తిరుపతి: 'హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యం. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజందే ప్రధాన పాత్ర. సంస్కృతి, వారసత్వ సంపద పరిరక్షణలో ఆలయాల పాత్ర కీలకం' అని ఏపీ, మహారాష్ట్ర, గోవా ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, దేవేంద్ర ఫడ్నవీస్, డాక్టర్ ప్రమోద్ సావంత్ అన్నారు. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో మూడు రోజుల పాటు తిరుపతిలో నిర్వహిస్తున్న 'అంతుర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్‌పో' సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల సీఎంలతో పాటు ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో 2025 %-% ఫౌండర్, అంత్యోదయ ప్రతిష్ఠాన్ ప్రవీణ్ దారేకర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు హాజరయ్యారు.ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల



## ఢిల్లీని కుదిపేసిన భూకంపం

- తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.0గా నమోదు
- నష్ట సమాచారం లేదన్న అధికారులు
- ప్రజలు ఆందోళన చెందవద్దన్న మోదీ

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ, చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు బిహార్‌లోని సివాన్‌లో సోమవారం ఉదయం భూమి తీవ్రంగా కంపించింది. రిక్టర్ స్కేలుపై ప్రకంపనల తీవ్రత 4.0గా నమోదైంది. ప్రకంపనల కేంద్రం ఎర్రకోటకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధౌలా కువాన్‌లోని ఝీల్ పార్క్ ఏరియాలో ఉన్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో ఉదయం 5.36 గంటల సమయంలో కంపనలు సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ(ఎన్‌సీఎస్) తెలిపింది. ఈ ప్రాంతంలో భూమి కంపించిన సమయంలో పెద్దపెద్ద శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. భూమికి 5 నుంచి 10 కిలోమీటర్ల లోతులో సంభవించే భూకంపాలను సాధారణ భూకంపాలుగా పరిగణిస్తారు. వీటి తీవ్రత ఎక్కువగా ఉన్న

2లో

# ఆ దరఖాస్తులు ఇక స్వీకరించాం!

- 'ప్రార్థనా మందిరాల'పై వెల్లువలా పిటిషన్లు
- అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- కొత్తవి తీసుకోబోమన్న చీఫ్ జస్టిస్ ఖన్నా
- విచారణ ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : ప్రార్థనా మందిరాల చట్టం-1991పై కుప్పలుతెప్పలుగా దరఖాస్తులు వచ్చిపడుతుండటం పట్ల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అసహనం వ్యక్తం చేశారు. 'చాలు..చాలు. వీటికి ఇక ముగింపు పలుకుదాం' అని స్పష్టం చేశారు. దేశంలోని పలు ప్రార్థనా మందిరాల స్థితినీ, ఆకృతినీ మార్చాలంటూ ఈ దరఖాస్తులు దాఖలవుతున్నాయి. అయితే, ఇకపై కొత్తగా ఈ అంశంపై వచ్చే దరఖాస్తులను తీసుకోబోమని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌ల ద్విసభ్య బెంచ్ వెల్లడించింది. ఇప్పటికే దాఖలైన ఓ దరఖాస్తుకు సంబంధించి మధ్యవర్తిత్వ (రిట్) పిటిషన్‌ను మాత్రం అనుమతిస్తున్నామని తెలిపింది. రామ



2లో



## టెక్స్‌టైల్ పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి

- 2 వేల కోట్ల పెట్టుబడికి సుముఖత
- త్వరలోనే ప్రభుత్వంతో ఎంఓయూలు
- చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- ఢిల్లీలోని భారత్ టెక్స్‌లో ఏపీ స్టాల్ సందర్శన
- పలువురు పెట్టుబడిదారులతో భేటీ

అమరావతి:: ఆంధ్రప్రదేశ్‌లో టెక్స్‌టైల్‌రంగంలో పరిశ్రమల స్థాపనకు ఐదు సంస్థలు ముందుకొచ్చాయని, ఆ సంస్థలు రూ. 2 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయని చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ భారత్ టెక్స్-2025లో మంత్రి సోమవారం పాల్గొన్నారు. ఎగ్జిబిషన్‌లో ఏపీ

మిగతా 2లో

# అర్హులందరికీ కార్డులు ఇవ్వాల్సిందే

- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగంగా పూర్తి చేయండి
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనిచోట వెంటనే మొదలుపెట్టండి
- మిగతా చోట్ల కోడ్ ముగియగానే కొత్త కార్డులు ఇవ్వాలని సూచన
- కొత్త రేషన్‌కార్డుల కోసం రూపొందించిన డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్: రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందేనని, ఈ మేరకు కొత్త రేషన్‌కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలసి రేషన్‌కార్డుల జారీ అంశంపై సీఎం సమీక్ష నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డుల కోసం ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, రేషన్‌కార్డుల్లో కొత్తగా పేర్ల చేర్పు, తొలగింపు కోసం వచ్చిన విజ్ఞప్తులపై ఆరా తీశారు. ప్రజాపాలన అర్జీలు, కులగణనతోపాటు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను



మిగతా 2లో



# అర్హులందరికీ కార్డులు ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మళ్లీ దరఖాస్తులు అవసరం లేదు..: ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశం ఇచ్చినా.. మీసేవ కేంద్రాల వద్ద రేషన్ దరఖాస్తుల కోసం రద్దీ ఎందుకు ఉంటోందని సీఎం ఆరా తీశారు. అయితే దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటోందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా కొత్త రేషన్‌కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో వెంటనే షురూ..**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఆ కోడ్ అమల్లో లేని జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ మొదలుపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్ పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి

(మొదటి పేజీ తరువాయి)

స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు దేశ, విదేశీ పెట్టుబడిదారులతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యల గురించి, చేనేత రంగంలో అవకాశాలు గురించి వివరించారు. పలు సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపారు. అడ్వాన్స్ టెక్స్‌టైల్స్ అసోషియేషన్, ఐటీఎంఎఫ్, మాస్కో చాంబర్స్ ఆఫ్ కామర్స్ సహా మరో రెండు సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తం చేశారు. త్వరలోనే పెట్టుబడులపై ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూలు చేసుకోవడానికి రాష్ట్రానికి రానున్నట్లు ఆ సంస్థల ప్రతినిధులు తెలిపారు. కర్ణాటకకు చెందిన ప్రతినిధులు ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్క్‌లో పెట్టుబడులకు ఆసక్తి చూపినట్లు మంత్రి వెల్లడించారు. రష్యాలో టెక్స్‌టైల్ వేర్‌హౌస్ ఏర్పాటుకు ఏపీకి చెందిన గుంటూరు టెక్స్‌టైల్ పార్క్ అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో చేనేత రంగం కుదేలైందని మంత్రి సవిత అన్నారు. ఢిల్లీలోని ఏపీభవన్‌లో మీడియాతో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో చేనేతలకు ఉపాధి కల్పించేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి దార్శనిక నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారన్నారు.

# హిందూ ధర్మం విశ్వజనీనం

(మొదటి పేజీ తరువాయి)

రాజధానుల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయాల పరిరక్షణ, భద్రత, ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచం ముందంజలో ఉన్నప్పటికీ, విశ్వాసం ముందు అవి ఏమీ చేయలేవని చెప్పారు. టీటీడీ పాలకమండలిలో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణ వర్గాలను సభ్యులుగా చేరుస్తామన్నారు. మతపరమైన టూరిజాన్ని పెంచేందుకు అటవీ, ఎండోమెంట్, పర్యాటక శాఖ మంత్రులతో ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అర్చకుల వేతనాన్ని, నిరుద్యోగ వేద పండితులకు గౌరవ వేతనం పెంచుతామని, ఆలయాలు, వేద వ్యవహారాల్లో స్వయంప్రతిపత్తికే అవకాశం కల్పిస్తామని తెలిపారు. తిరుమల బాలాజీని మోసం చేస్తే ఆయన క్షమించడని చెప్పారు. హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులను సాంస్కృతిక, ఆర్థిక ఉద్యమంలో ఏకం చేయడంలో ఈ సమావేశం చొరవ చూపడం హర్షణీయమని అన్నారు.

**భారత ఆలయాలు శక్తి స్వరూపాలు : దేవేంద్ర ఫడ్నవీస్**

ప్రపంచ దేశాల ప్రజలు భారత ఆలయాలను ఆధ్యాత్మిక నిలయాలుగా, శక్తి స్వరూపాలుగా పరిగణిస్తున్నారని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ చెప్పారు. దేశంలోని దేవాలయాల చరిత్ర అతి పురాతనమైనదని, దక్షిణ భారత్‌లోని ఆలయాలు చూసి ప్రపంచదేశాలు ఆశ్చర్యపోతున్నాయని తెలిపారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయ నిర్మాణం ఎలా జరిగిందని ఆరా తీస్తూ భక్తి భావానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా 55 శాతం మంది ధర్మ పర్యటనల వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూడటానికి ఆధ్యాత్మిక సంపద, సంస్కృతే కారణమని వివరించారు. సనాతన భక్తి భావం పెంపొందించడంలో, హిందువుల సమైక్యత, సంస్కృతిని కాపాడడంలో ఈ ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ ఎక్స్‌పో దోహదపడుతుందని తెలిపారు.

**ధర్మ రక్షణే భారత ప్రజల సిద్ధాతం: డాక్టర్ ప్రమోద్ సావంత్**

ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని కాపాడుతుంది అనేదే భారత ప్రజల సిద్ధాంతమని గోవా సీఎం డాక్టర్ ప్రమోద్ సావంత్ చెప్పారు. గోవులను పూజించడం, రక్షించడం మన కర్తవ్యం కావాలని అన్నారు. హిందువులు ఐక్యతగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దేశ పవిత్రతకు మూల స్తంభాలైన దేవాలయాలను పరిరక్షించాల్సిన భాధ్యత ప్రతి హిందువుకూ ఉందని చెప్పారు.

**ఎక్స్‌పో ప్రధాన ఉద్దేశమిదీ..**

అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల భక్తి సంస్థల ప్రతినిధులు పాల్గొని, 1581 దేవాలయాలను ఓకే వేదికపై అనుసంధానించడం లక్ష్యంగా ఈ ఎక్స్‌పో నిర్వహించారు. ప్రధానంగా స్థిరత్వ, పునరుత్పాదక ఇంధనం, దేవాలయ పాలన, దేవాలయ ఆర్థిక వ్యవస్థ, లక్ష్యాలు, స్మార్ట్ టెంపుల్ పరిష్కారాలు వంటి అంశాలపై మూడు రోజుల పాటు సెమినార్లు నిర్వహించనున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కులకర్ణి, ఐటీసీ పూర్వ చైర్మన్ ప్రసాద్ లాడ్ భవిష్యత్ కార్యక్రమాలను వివరించారు. కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద నాయక్, సాధు ప్రతినిధి ఆచార్య గోవింద్ దేవ్ మహారాజ్, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి ముకుంద్ తదితరులు ప్రసంగించారు. ఈ సభలో రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, గోవా రాష్ట్ర మంత్రులు ఆశీష్ షెలార్, విశ్వజిత్ రాణే, ప్రభుత్వ సలహాదారు రోహన్ కౌంటే తదితరులు పాల్గొన్నారు.

# దేశ జీడీపీలో రాష్ట్ర జీఎస్డీపీ వాటా 5.1%

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ) 2023%-%24లో 14.5 శాతం వృద్ధి నమోదు చేసింది. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్ర జీఎస్డీపీ విలువ రూ.15,01,981 కోట్లు. మొత్తం దేశ స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో రాష్ట్ర జీఎస్డీపీ వాటా 5.1 శాతం. దేశ జనాభాలో రాష్ట్రం వాటా కేవలం 2.8 శాతమే అయినా జీడీపీలో మాత్రం 5.1 శాతం వాటాను కలిగి ఉండడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన తెలంగాణ అర్థగణాంక నివేదిక%-%2024లో ఈ విషయాన్ని వెల్లడించింది.ఒక ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం ఉత్పత్తి చేసిన వస్తు, సేవల మొత్తం విలువే జీఎస్డీపీ. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ముఖ్య కొలమానంగా జీఎస్డీపీని పరిగణిస్తారు. 2022%-%23తో పోల్చితే 2023%-%24లో రాష్ట్రం 14.5 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

**దశాబ్ద కాలంలో 196% వృద్ధి**

రాష్ట్ర జీఎస్డీపీ 2014%-%15లో రూ.5,05,849 కోట్లు ఉండగా, 2023%-%24 నాటికి రూ.15,01,981 కోట్లకు వృద్ధి చెందింది. ఈ మధ్యకాలంలో రాష్ట్ర జీఎస్డీపీ 196.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇదే కాలంలో దేశ జీడీపీ మాత్రం 136.89 శాతం మాత్రమే వృద్ధి చెందింది. తెలంగాణ



ఆవిర్భావానికి రెండేళ్ల ముందు ఈ ప్రాంతం 12.1శాతం జీఎస్డీపీ వృద్ధి రేటును కలిగి ఉండగా, నాటి దేశ జీడీపీతో పోలిస్తే 1.3 శాతం తక్కువే. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014%-%15 నుంచి 2023%-%24 మధ్యకాలంలో రాష్ట్రం సగటున ఏటా 12.9 శాతం వృద్ధి రేటును సాధిస్తోంది. జాతీయ సగటు కంటే ఇది 2.6 శాతం అధికం. దేశ జీడీపీలో రాష్ట్రం వాటా సైతం 4.1 శాతం నుంచి 5.1 శాతానికి పెరిగింది.

**వృద్ధిలో సేవల రంగం టాప్**

రాష్ట్ర జనాభాలో 45.8 శాతం జనాభాకు ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయం, అనుబంధ రంగాలు 2023%-%24లో 5.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. అయితే రాష్ట్ర జీఎస్డీపీ విలువలో ఈ రంగాలు 15.4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇదే కాలంలో పరిశ్రమల రంగం 9.2 శాతం, సేవల రంగం 19.4 శాతం వృద్ధిని నమోదు చేశాయి. జాతీయస్థాయిలో పరిశ్రమల రంగం 8.7 శాతం, సేవల రంగం 9.6శాతం వృద్ధిని మాత్రమే నమోదు చేశాయి.

**తలసరి ఆదాయంలో టాప్**

2023%-%24లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,56,564 కాగా, దేశ తలసరి ఆదాయం రూ.1,84,205 మాత్రమే. రాష్ట్ర తలసరి ఆదాయంతో పోల్చితే జాతీయ తలసరి ఆదాయం రూ.1,72,359 తక్కువ కావడం గమనార్హం. 2023%-%24లో రాష్ట్ర తలసరి ఆదాయం 14.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2014%-%15లో రూ.1,24,104 ఉండగా, 2023%-%24 నాటికి 187.3 శాతం వృద్ధితో రూ.3,56,564కు పెరిగింది. ఇదే కాలంలో దేశ తలసరి ఆదాయం కేవలం 112.59 శాతం వృద్ధినే సాధించింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు కావడానికి ఆరేళ్లు పడుతుండగా, దేశ తలసరి ఆదాయానికి ఎనిమిదేళ్లు పడుతోంది. రాష్ట్ర జనాభా 3.5 కోట్లు ఉండగా, రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 1.5 కోట్ల మంది పనిచేస్తున్నారు.

# ఢిల్లీని కుదిపేసిన భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భాల్లో ఎక్కువ నష్టం సంభవించేందుకు అవకాశముంటుంది. ఝీల్ పార్క్ ప్రాంతంలో ఏటా కనీసం రెండుమూడుసార్లు భూమి కంపిస్తుంటుందని స్థానికులు తెలిపారు. 2015లో ఇక్కడ సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.3గా నమోదైంది. ప్రకంపనలతో భయపడిన ఢిల్లీ, నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్ ప్రాంతాల్లోని బహుళ అంతస్తుల భవనాల్లోని జనం భూకంపం వచ్చిందంటూ రోడ్లపైకి చేరుకున్నారు. ఇంత తీవ్రమైన భూకంపం ఇంతకు ముందెన్నడూ తాము చూడలేదని పలువురు తెలిపారు. భారీగా శబ్దాలు రావడంతో ఎంతో భయపడిపోయామని చెప్పారు. భూకంపంతో ఎవరూ గాయపడలేదని, ఆస్తినష్టం సంభవించినట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు. ఢిల్లీ, సమీప ప్రాంతాల్లో సంభవించిన భూ ప్రకంపనలతో ఆందోళన చెందవద్దని ప్రధాని మోదీ ప్రజలను కోరారు. తదుపరి ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తలు తీసుకోవాలని 'ఎక్స్'లో సూచించారు. అధికారులు పరిస్థితులను గమనిస్తున్నారన్నారు.

**బిహార్‌లోనూ ప్రకంపనలు**

బిహార్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం భూమి కంపించింది. ముఖ్యంగా శివాన్ చుట్టుపక్కల జిల్లాల్లో భూ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 4గా నమోదైంది. శివాన్‌లో ఉదయం 8 గంటల సమయంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలను గుర్తించామని ఎన్‌సీఎస్ తెలిపింది. భూకంపం కారణంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించినట్లు ఎటువంటి సమాచారం లేదని అధికారులు తెలిపారు. సివాన్‌లో ప్రకంపనలతో భయకంపితులైన జనం ముందు జాగ్రత్తగా ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఢిల్లీలో భూకంపాలు అసా ధారణమేం కాదు. ఢిల్లీ ప్రాంతం క్రియా శీల భూకంప జోన్ పరిధిలోకి వస్తుంది. హిమాలయాలకు దగ్గరగా ఉండటంతోపాటు ప్రపంచంలో అత్యంత భూకంప చురుకైన ప్రాంతాలలో ఒకటిగా ఉంది. కశ్మీర్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు విస్తరించి ఉన్న ఆవలి హిమాలయ పర్వతాలకు ఇవతలి వైపు హిమాలయాలకు మధ్య నెలకొన్న ఒత్తిడి( మెయిర్ బౌండరీ థ్రస్ట్%-%ఎంబీటీ) అత్యంత క్రియాశీలకంగా పనిచేస్తోంది. ఢిల్లీ-హరిద్వార్ రిడ్జ్, మహేంద్రగఢ్%-%డెహ్రాడూన్ ఫాల్ట్, మొరాదాబాద్ ఫాల్ట్, సోహ్నా ఫాల్ట్, యమునా నదీ రేఖతో సహా అనేక భూకంప అనుకూల ప్రాంతాలు దేశరాజధాని భూభాగానికి సమీపంలో ఉన్నాయి. దీంతో భూకంపాల తీవ్రత అధికం. ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం ఢిల్లీ భూకంప జోన్%-%4లో ఉంది. జోన్%-%4 అంటే భూకంపాల ప్రమాదం ఎక్కువ ఉంటుందని అర్థం.

# టోటలైజర్ విధానం తేవాలి

న్యూఢిల్లీ: ఓటరు గోప్యతను కాపాడేందుకు టోటలైజర్ విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పదవీ విరమణ చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) రాజీవ్ కుమార్ చెప్పారు. దీనివల్ల, బూత్‌ల వారీ ఓటింగ్ సరళిని బయటకు తెలియదని చెప్పారు. ప్రవాస భారతీయులు స్థానికంగానే ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో కమిషన్‌పై తప్పుదోవ పట్టించే ఆరోపణల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నెల 18వ తేదీన పదవీ విరమణ చేయనున్న సీఈసీ రాజీవ్ కుమార్ సోమవారం జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడారు. 'ప్రస్తుతం ప్రతి ఈవీఎం నుంచి పోలైన ఓట్లను సేకరిస్తున్నాం. ఇందులో ఒక్కో అభ్యర్థికీ పడిన ఓట్లను కలిపి ఫలితాలను ప్రకటిస్తున్నాం. ఇందులో లోపమేమంటే..ఏ ప్రాంతం నుంచి తమకు ఎన్ని ఓట్లు పడ్డాయనే వివరాలు అభ్యర్థులకు తెలిసిపోతాయి. ఎన్నికల అనంతర హింసకు ఇదే కారణంగా మారుతోంది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓటర్లను వేధించడం, అభివృద్ధి కార్యక్రమాల నుంచి వారిని దూరంగా పెట్టడం వంటి చర్యలకు దిగుతున్నారు' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'దీనిని నివారించడానికి టోటలైజర్ విధానాన్ని తేవాలి. దీనిని ఇప్పటికే ఎన్నికల సంఘం అభివృద్ధి పరిచింది. ఇందులో భాగంగా అభ్యర్థులకు పోలింగ్ బూ త్‌ల వారీగా పడిన ఓట్లను వెల్లడించబోరు. రాజకీ య ఏకాభిప్రాయంతో ఈ విధానాన్ని అమ ల్లోకి తేవాలి. ఓటరు గోప్యతను కాపాడేందుకు, ఓటింగ్ ప్రక్రియ సమగ్రతను పెంచేందుకు ఇది ఎంతో అవసరమని నమ్ముతున్నా'అని ఆయన అన్నారు. కోట్లాది మంది వలస కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు రిమోట్ ఓటింగ్ విధానాన్ని తప్పనిసరిగా అందుబాటులోకి తేవాలన్నారు. దొంగ ఓట్లు, ఒకే వ్యక్తి పలుమార్లు ఓటేసే వ్యవహారాలను సమర్థంగా అడ్డుకునేందుకు పోలింగ్ బూత్‌లలో బయోమెట్రిక్ ధ్రువీకరణను ప్రవేశపెట్టాలని సూచించారు. రాజకీయ పార్టీలు నిధులు, ఖర్చు వివరాలను ఆన్‌లైన్‌లో వెల్లడించే ప్రక్రియ మొదలైందన్నారు. ఆర్థిక పారదర్శకత, విశ్లేషణల కోసం ఈ ప్రక్రియను తప్పనిసరి చేయాలని సూచించారు. ఓటర్లు ఉత్సాహంగా, పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న చోట కూడా ఫలితాల అనంతరం రాజకీయ పార్టీలు ఈసీ, అధికారులపై సందేహాలను వ్యక్తం చేయడం ఖండించాల్సిన అంశమని రాజీవ్ కుమార్ చెప్పారు. 'పోలింగ్ లేదా కౌంటింగ్ ముమ్మరంగా జరుగుతున్న వేళ తప్పుడు ఆరోపణలు, వదంతులు మీడియాతోపాటు సామాజిక మాధ్యమ వేదికలపై ఒక్కసారిగా వ్యాప్తి చెందుతున్నాయి. ప్రజలను తప్పుదోవ పట్టించడం, వారిని అయోమయానికి గురి చేయడమే వీటి లక్ష్యం. అయితే, ఎన్నికల సమగ్రతను కాపాడటం, ప్రశాంతంగా ఎన్నికలు జరపడాన్నే లక్ష్యంగా పెట్టుకున్న ఈసీ ఇటువంటి వాటిని పట్టించుకోలేదు'అని అన్నారు.

# ఆ దరఖాస్తులు ఇక స్వీకరించాం!

(మొదటి పేజీ తరువాయి)

జన్మభూమి వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 1991లో ఒక ప్రత్యేక చట్టం తీసుకువచ్చింది. ఆగస్టు 15, 1947 నాటికి ఉనికిలో ఉన్న ప్రార్థనా మందిరాల మతపరమైన స్థితిని మార్చడానికి వీల్లేదని ఈ చట్టం స్పష్టం చేసింది.

ఈ చట్టానికి ఉన్న చట్టబద్ధతను ప్రశ్నిస్తూ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ మొత్తంగా తేనెతుట్టెను కదిలించింది. దేశంలోని పది మసీదులపై హక్కును ప్రకటిస్తూ హిందూ సంస్థలు పలు కోర్టుల్లో 18 పిటిషన్లు దాఖలు చేశాయి. అయితే, వీటిపై విచారణను గత ఏడాది సుప్రీంకోర్టు నిలిపివేసింది. వాటిలో షాహీ ఈద్గా - కృష్ణ జన్మభూమి, కాశీ విశ్వనాథ్- జ్ఞానవాపీ మసీదు, సంభాల్ మసీదు వివాదం ఇందులో కొన్ని. ఈ వివాదాల నివృత్తికి 1991నాటి చట్టాన్ని ప్రామాణికంగా చేసుకోవాలని పలు ప్రతిపక్ష పార్టీలు కోరుతుండగా, హిందూ సంస్థలు, మితవాద సంఘాలు ఈ చట్టాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ చట్టాన్ని గట్టిగా అమలు చేయాలంటూ ఏఐఎమ్ఐఎమ్ ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. శాంతియుతంగా జీవించేందుకు ప్రతి పౌరుడికీ అవకాశం కల్పిస్తూ 1991 చట్టాన్ని మరోసారి ధ్రువీకరించాలంటూ సమాజ్‌వాదీ పార్టీ ఖైరానా ఎంపీ ఇక్రా చౌధురీ అభ్యర్థించారు. గతంలో తాను వేసిన పిటిషన్‌ను స్వీకరించినట్టు నోటీసు తనకు అందలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. కొత్త అంశాలను తాజాగా జోడించి రూపొందించిన మధ్యవర్తిత్వ (రిట్) పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలని ఆయన కోరారు. దీనిపై చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందించారు. ఈ తరహా పిటిషన్లను గతంలో అనుమతించామని, ఇక ఇటువంటి వాటిని స్వీకరించబోమని స్పష్టం చేశారు. నోటీసులు పంపని పిటిషన్లను తిరస్కరిస్తున్నామన్న ఆయన.. కొత్త అంశాలతో దాఖలు చేసిన రిట్ పిటిషన్లను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. ఇక్రా చౌధురి పిటిషన్‌ను విచారణకు స్వీకరించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ వివాదంపై కేంద్రం స్పందన తెలియాల్సి ఉన్నదన్నారు. ఈ వివరాలు నమోదుచేసుకున్న బెంచ్ తదుపరి విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసింది. ఆ రోజున త్రిసభ్య బెంచ్ అన్ని పిటిషన్లపై విచారణ చేపడుతుందని వెల్లడించింది. మసీదును కూల్చివేయకూడదంటూ ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించినం కుశీనగర్‌లోని మసీదును కూల్చివేయకూదంటూ గత ఏడాది నవంబరు 13న ఇచ్చిన ఆదేశాలను అధికారులు కావాలని ఉల్లంఘించారని పేర్కొంటూ సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలయింది. దీనిని పరిశీలించిన ధర్మాసనం..కూల్చివేత పనులను నిలిపివేయాలని ఆదేశించింది.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 18-2-2025

# సూపర్ సిక్స్‌లు ఏమయ్యాయి బాబు

హామీల అమలులో వైఫల్యంచెందిన కూటమి ప్రభుత్వం

ఎన్నికల హామీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలి

నిరుద్యోగభృతి, తల్లికివందనం,20లక్షల ఉద్యోగాలు,రైతులకు 20వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై క్లారిటీ ఇవ్వండి

కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన వైసీపీ ఇంచార్జి దద్దాల

**కనిగిరి అస్త్రం ప్రతినిధి:** ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం ఏర్పడి పాలన ప్రారంభించి 9 నెలలు దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందని, కుంటి సాకులతో,మోసపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.ఎన్నికల ముందు అప్పటి ప్రతిపక్ష నేత నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన తరువాత గాలికి వదిలేశారని దుయ్యాబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు తమ ప్రచారంలో వైకుంఠ స్వర్గం చూపించారని తీరా అధికారంలోకి వచ్చి 9 నెలలైనా చెప్పిన ఏ ఒక్క పథకాన్ని అమలు పరచకుండా మీనా మేషాలువెయ్యడం సమంజసం కాదని దద్దాల నారాయణ యాదవ్ హితువు పలికారు.తల్లికి వందనం,20 లక్షల ఉద్యోగాలు,3000 నిరుద్యోగ భృతి,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతుకి 20వేల రూపాయల అన్నదాత సుఖీభవ,మహిళలకి ప్రతినెల 1500 బ్యాంక్ అకౌంట్ లో జమ లాంటి సంక్షేమ పథకాలను సూపర్ సిక్స్ పేరుతో అమలు చేస్తామని ఎన్నికల ముందు గొప్ప గొప్ప మాటలు చెప్పి ఎన్నికల తర్వాత ఆ ఊసే ఎత్తక పోవడం దుర్మార్గమని బాబు షూరిటీ మోసం గ్యారంటీ గా మారిపోయిందని దద్దాల నారాయణ ఎద్దేవ చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరిచేవరకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తామన్నారు. అధికారం ఉన్న లేక పోయిన ప్రజల సమస్యల పరిష్కారంకోసం వైసీపీ పార్టీ పని చేస్తుందని ఆయన కనిగిరి నియోజకవర్గం ప్రజలకు భరోసా ఇచ్చారు.




## అంగన్వాడీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

### గత హామీలను అమలు చెయ్యాలి

### సిఐటియు నాయకులు రమేష్ డిమాండ్

**పొదిలి అస్త్రం ప్రతినిధి:** అంగన్వాడీల కనీస వేతనం 26వేలకు పెంచి బడ్జెట్లో నిధులు కేటాయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం. రమేష్ ప్రభుత్వ డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాది సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రమాదాల బారినపడి చనిపోతున్నా అంగన్వాడీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడిలకు వర్తింప చేయాలని సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదం తొలగించాలని డిమాండ్ చేశారు. ఫ్రీ స్కూల్ బలోపేతం చేసి పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని కోరారు.సర్వీస్ లో చనిపోయిన వారికి దహన సంస్కారాలకు 20 వేల రూపాయలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బి ఎల్లమ్మ,శారద,ఎస్.కె షమీమ్,వీ.రాణి,లక్ష్మీదేవి అంగన్వాడిలు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటియుసి సిఐటియు



**కందుకూరు అస్త్రం ప్రతినిధి :** కందుకూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏఐటియుసి సిఐటియు నాయకులు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న మున్సిపాలిటీ జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. పారిశుధ్య కార్మికులకు వచ్చే సిఎల్ లను సక్రమంగా ఇవ్వాలని, పిఎఫ్, హెల్త్ కార్డులకు సంబంధించి ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనంద మోహన్, సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, ఏఐటీయూసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ, నాయకులు పులి నాగేశ్వరరావు, సిఐటియు అనుబంధ మున్సిపల్ నాయకులు ఎద్దు కొండమ్మ, శేషమ్మ, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం లో ద్వజస్తంభం ప్రతిష్టాపన

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 17):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామంలో ఈ రోజు హనుమాన్ దేవాలయం లో ద్వజస్థంభం ప్రతిష్టాపన మహెూత్సవం నిర్వహించి ద్వజస్థంబం ప్రతిష్టించారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### అంగన్వాడీలకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు




**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో సోమవారం అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐసీడిస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు .ఈ ధర్నా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు కుమారి అధ్యక్షతన జరిగింది.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు, కమిటీ సభ్యులు కే.మాల్యాద్రి లు మాట్లాడుతూ అంగన్వాడీల కు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ ల గా మార్చాలని అన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం అంగన్వాడీ ల కు గ్రాడ్యుటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ ల వేతనాలు పెంచకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సీత ,రజిని ,రవి, పద్మ ,మాధవి, రాజేశ్వరి,భాగ్యలక్ష్మి ,నారాయణమ్మ, ఐద్వా నాయకులు ఎస్ కే బషీర సిఐటియు నాయకులు నరేంద్ర ,పాండు పాల్గొన్నారు.

## విలాసాగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంటింటి ప్రచారం

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్,ఫిబ్రవరి, 17):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంటిటి ప్రచారంలో భాగంగా బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో బోయినిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ కుమార్, మరియు విలాసాగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాగరం కనకయ్య, మరియు మహమ్మద్ హుస్సేన్,దయ్యాల రాజశేఖర్, పైండ్ల అనిల్, మరియు సంపత్ రావు, ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిడాక్టర్ ఊట్కూరి నరేందర్ రెడ్డి లికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విలాసాగర్ గ్రామంలో పట్టబద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహిచడం జరిగింది విలాసాగర్ గ్రామంలో పట్టబద్రులు వివిఎన్ఆర్ కి పూర్తి మద్దతు తెలపడం జరిగింది



## తెలుగుదేశం ప్రభుత్వంలోని నాయి బ్రాహ్మణుల సంక్షేమం

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం




**కనిగిరి అస్త్రం ప్రతినిధి:** నాయి బ్రాహ్మణుల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మరియు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వినుకొండ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. సోమవారం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళుతూ మార్గమధ్యంలోని కనిగిరిలో నాయి బ్రాహ్మణ సంఘ కార్యాలయాన్ని సందర్శించి సంఘీయులను కలిశారు. కనిగిరి టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, నాయి చైతన్య పరిషత్ జిల్లా అధ్యక్షులు గోపిశెట్టి బాల చెన్నారావు మరియు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ఈ సందర్భంగా వినుకొండ సుబ్రహ్మణ్యం ను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుంచి తాను పార్టీలో కొనసాగుతూ నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి తన వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఎన్టీఆర్ మరియు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. నాయి బ్రాహ్మణుల జీవనాధారమైన క్షవర వృత్తిలోకి ఇతరులు రావడం విచారకరమని అన్నారు.క్షవర వృత్తి లోకి ఇతరులు రాకుండా నాయి బ్రాహ్మణులకు పేటెంట్ హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. గీత కార్మికులకు మద్యం దుకాణాలు పెట్టుకునేలా అవకాశం కల్పించి ఉపాధి చూపించడం జరిగిందని అదేవిధంగా నాయి బ్రాహ్మణులకు కూడా ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక దృష్టి ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయాలన్నారు. నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించేలా ఆర్థిక అభివృద్ధి సాధించేలా చైతన్యవంతం కావాలని సూచించారు. నాయి బ్రాహ్మణులకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు డాక్టర్ పచ్చవ చంద్రశేఖర్, ఆర్ఎంపి, రాచర్ల వెంకటనారాయణ, పాలూరి సత్యం, చింతలపూడి వాసుదేవరావు, ఈదర రవికుమార్, చింతలపూడి కరుణాసాగర్, ఈదర రామయ్య పాల్గొన్నారు.

4
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8



# ఆపద సమయంలో రక్తదానం ముస్లిం యూత్ సొసైటీ



**యర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి :** పట్టణ ఇందిరానగర్ దివ్యాంగురాలైన వరగాని. ఉషశ్రీ అనే మహిళకు రక్తహీనత కారణంగా పట్టణ రవీంద్ర%డ% ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కాగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ని సంప్రదించగా వెంటనే స్పందించిన ఇస్మాయిల్ షేక్ మహమ్మద్ ఖాసిం పీరా అనే ప్రైవేటు ఉద్యోగి చేత ఓ పాజిటివ్ రక్తం దానం చేయించి ప్రాణదానం చేయించారు.వాట్సాప్ లో పెట్టిన మెసేజ్ చూసి వెంటనే స్పందించి రక్తదానం చేసిన మహమ్మద్ ఖాసిం పీరాను డాక్టర్ షేక్ ఇస్మాయిల్ శాలవాతో సత్కరించి మెమొంటో బహుకరించారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ మన్నే రవీంద్రడాక్టర్ షేక్ ఇస్మాయిల్,పాత్రికేయులు వరగాని ప్రకాష్ ,షేర్ చోటు షేక్ షరీఫ్, సయ్యద్ ఇస్మాయిల్ సయ్యద్, పాల్గొన్నారు.

# టూరిజం కార్మికుడు లొలిత్ హఠాత్తు మరణం

### లొలిత్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి.

### సీపీఎం మండల కార్యదర్శి :రామారావు



**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** టూరిజం కార్మికుడు పూజారి లలిత్ సోమవారం ఉదయం హఠాత్తుగా మరణించారు వివరాలకు వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలం మాడగడ పంచాయతీ పకనగూడ కి చెందిన పూజారి లొలిత్ 2007 నుండి అరుకు లోయ మయూరి గెస్ట్ హౌస్ ఎపి టూరిజం లో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం మయూరి గెస్ట్ హౌస్ లో పనిచేస్తుండి హఠాత్తుగా కింద పడిపోవడంతో హుటాహుటిన అరకులోయ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది . తరలించిన కొంతసేపటికి మరణించిన్నట్లు డాక్టర్ నిర్ధారణ చేయడం జరిగింది . లొలిత్ మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు అందరు హాస్పిటల్ కి చేరుకొని మృతదేహని చూసి బోరున విలపించారు.ఈ విషయం తో పకనగూడ గ్రామం దుఃఖసాగరంలో మునిగిపోయింది. . ప్రజా సంఘాలు నాయకులు లొలిత్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషన్ పరిహారంగా ఇస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమస్య పరిష్కారం కాకపోవడంతో అరకులోయ ఏరియా హరిత రిసార్ట్స్ వద్ద సాయంత్రం 6 గంటల నుంచి మృతదేహంతో నిరాశర చేపట్టారు 2007 నుంచి టూరిజం శాఖలో కార్మికుడిగా పనిచేస్తున్న లొలిత్ కుటుంబానికి న్యాయం చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రజా సంఘ నాయకులు హెచ్చరించారు

# రైల్వే బాధితులకు నష్టపరిహారం చెల్లించండి

## పరిహారం చెల్లించకుండా రైల్వే లైన్ పనులా

## బాధితులకు బాసటగా సిపియం, వైసీపీ



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** నడకుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో కనిగిరి మండలం పేరంగుడిపల్లి బాధితులు ఏడుగురికి నష్టపరిహారం చెల్లించకుండా రైల్వే లైన్ నిర్మాణంకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, బాధితులైన గృహస్థులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సోమవారం బాధితులతో కనిగిరి ఆర్డీవోను కలిసి సిపియం, వైసీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య మాట్లాడుతూ ప్రస్తుత రైల్వే లైన్ బాధితులకు ప్రభుత్వం 1999 మరియు 2014లో ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, ఇద్దరు యిండ్లా సరస్వతి, అంబటి వెంకటయ్య ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణం చేసుకున్నారని, మిగిలిన ఐదుగురు అంబటి వెంకటేశ్వర్లు, అంబటి నాగరాజు, యిండ్ల శ్రీహరి ,ఇండ్ల శ్రీనివాసులు,ఇండ్ల మాలకొండయ్య సొంత నిధులతో ఇల్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఏడుగురు బాధితులు ఇంటి పన్నును చెల్లిస్తూ, గృహాలకు కరెంటును వినియోగించుకొని నెలవారి బిల్లులు చెల్లిస్తున్నారు. రైల్వే లైన్ నిర్మాణం పనులు ప్రారంభించిన నాటినుండి బాధితులు 2011, 2018, 2024 లో మొత్తం17 సార్లు కలెక్టర్ మరియు ఆర్డీవో లను కలిసి అర్జీలు అందజేసి పరిహారాన్ని కోరడం జరిగిందని తెలిపారు.రైల్వే నిర్మాణ పనులలో పురోగతిని చూసేందుకు 25.9.2024న పేరంగుడిపల్లి గ్రామానికి కలెక్టర్ స్వయంగా రావడం జరిగింది.ఈ సందర్భంగా రైల్వే లైన్ బాధితులు తమకు నష్టపరిహారం అందని విషయాన్ని తెలియజేస్తూ, సత్వరమే పరిహారం అందించేందుకు తోడ్పడమని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి కోరడం కూడా జరిగింది. అయినప్పటికీ పరిహారము

చెల్లింపులకు సంబంధించి జాప్యం జరుగుతూనే ఉందని వారు ఆవేదనకు గురయ్యారు. బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అధికారులు మాత్రం ప్రస్తుతం ఉన్న యిండ్లకు ప్రత్యామ్నాయంగా ఇళ్లపట్టాలిస్తామని, ప్రభుత్వం చేత పక్కా గృహాలు మంజూరు చేయిస్తాము కనుక ఇండ్ల నిర్మాణం మీరే చేసుకోవాలని వాదనలు వినిపిస్తున్నారు. ప్రభుత్వం పక్కా గృహాలకు మంజూరు చేసిన నిధులతో నిరుపేదలు గృహ నిర్మాణం పూర్తి చేసుకోవడం ఎలా సాధ్యమని బాధితులు ప్రశ్నించారు.అన్ని ప్రాంతాల్లో పొలాలకి, భూమిలోని చెట్లకు, బోర్లకు పరిహారం ఇచ్చిన ప్రభుత్వం, 25 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారి గృహాలకు పరిహారం చెల్లించకపోవడం ఏమిటని, ఇది ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం కాదా అని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ఆర్డీవోను, కనిగిరి ఎమ్మార్వోను ప్రశ్నించారు. ఇప్పుడు బాధితుల ఇండ్ల వరకు రైల్వే లైన్ కట్టకు సంబంధించినటువంటి నిర్మాణం చేపట్టి, మీరు తక్షణం ఇళ్లు ఖాళీ చేయాల్సిందే, పరిహారంతో మాకు సంబంధం లేదంటూ రైల్వే కాంట్రాక్టర్ కు సంబంధించిన మనుషులు తీవ్ర వత్తిళ్ళకు, బెదిరింపులకు పూనుకున్నారు. ఉన్నఫలంగా యిండ్లు ఖాళీ చేయాలని, లేనిచో మీ ఇళ్లను మేమే నేలమట్టం చేస్తామని చెబుతున్నారు. 25 ఏళ్లుగా నివాసం ఉంటున్నవారిని, హక్కుదారులను ఉన్నఫలంగా ఖాళీ చేయమని దబాయించడం ఏమిటి? ఖాళీ చేసిన బాధితులులు ఎక్కడికి వెళ్లాలి. ఎక్కడ నివాసం ఉండాలి . కనీసం మానవతా విలువలను వదిలేసి బాధితులను నిర్లక్ష్యానికి గురి చేయడం ఏమిటి అని బాధితులు సూటిగా ప్రశ్నించారు. దీనితో ఆర్డీవో మరియు ఎంఆర్ఓ గారు రైల్వే లైన్ ప్రాంతంలో ఉన్న మీ నివాస గృహాలకు వచ్చి, స్వయంగా పరిశీలన చేసి సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తీసుకోవాలని పివి శేషయ్య, బడుగు వెంకటేశ్వర్లు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు జడ్పిటిసి ఎం. కస్తూరి రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇండ్ల సుజాత, ఇండ్ల మాలకొండ రాయుడు, ఇండ్ల వెంకటేశ్వర్లు, వెలుగు వెంకటేశ్వర్లు, ఇండ్ల ఓంకార్, ఇండ్ల వీరనారాయణ, సిహెచ్ నారాయణ,స్రవంతి పాల్గొన్నారు.







# అమ్మ అన్నం బాగుంటుందా

### మధ్యాహనభోజనం రుచిచూసిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** కనిగిరి మండలం కంచర్లవారిపల్లి హై స్కూల్ అదనపు తరగతి గదులు నిర్మాణం హాస్టల్ నిర్మాణం జరుగుతున్న పని తీరును కనిగిరి శ్యాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పరిశీలించారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచిచూశారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందమ్మ బాగుంటుందా అని భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధకంను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు.మెను ప్రకారం ప్రతి రోజు భోజనం అందించాలని నిర్వాకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఊపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.








# పొదిలి ఆర్టీసీకి కంపు మహాయింపు

- అశుభ్రతకు మరో పేరు పొదిలి ఆర్టీసీడిపో మరుగుదొడ్లు
- అధికారకంగ 5రూ, అనదికారకంగా 10, వసులు
- మరుగుదొడ్లకు తలుపులు అక్కరలేదు.
- కన్నెత్తిచూడని ఆర్టీసీ అధికారులు
- విశ్వనాధంపురం, చిన్నబస్టాండ్ సెంటర్లలో పంచాయతీ మరుగుదొడ్లు నిర్మించాలి

**పొదిలి అస్త్రం ప్రతినిధి :** దుర్గంధం రాజ్యమేలుతున్న ఆర్టీసీ అధికారులు స్పందించకపోవడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రజా సంక్షేమమే మా ధ్యేయం అనే ప్రభుత్వాలు ప్రయాణకులకు అన్ని సౌకర్యాలు కనిపిస్తున్నాము అనే ఆర్టీసీ అధికారులకు సంపాదనయ ధ్యేయమే తప్ప ప్రయాణికుల సంక్షేమం పట్టించుకోవడం ఇందుకు ఉదాహరణ పొదిలి ఆర్టీసీడిపో అనక తప్పదు. ఆర్టీసీ డిపోలో మరుగుదొడ్లు అపరిశుభ్రతకు మరో పేరుగా నిలిచాయి. ఇక్కడ నిర్వహణ సరిగా లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఆ కంపుకు మార్కాపురం వెళ్లే బస్సు పాయింట్ దగ్గర ప్రయాణికులు నిమిషం ఉండలేక పోతున్నారు. అందులో కనీసం కొన్ని రూములకు తలుపులు లేక మరుగుదొడ్లుకు వెళ్లే వారు నరకయాతన అనుభవిస్తున్నారు.ఇంకో విశేషంఏమిటంటే ఇక్కడ నీటి కొరతకూడ ఎక్కువే. ఇంత ఘోరంగా ఉన్న కూడ బస్సు ప్రయాణికులతోపాటు బస్టాండ్ సమీపంలోని చిరు వ్యాపారులకు ఈ మరుగుదొడ్లులే దిక్కయ్యాయి.నిర్వహణ నిమిత్తము ఆర్టీసీ డిపో అధికారులు 5రూపాయలు వసులు చెయ్యాలని అధికారకంగా ప్రకటించిన నిర్వహకులు మాత్రం 10రూపాయలు వసూచేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ అపరిశుభ్రత కలిగిన మరుగుదొడ్లు డిపో ఆవరణలో ఉన్నప్పటికీ అటు వైపు ఆర్టీసీ అధికారులు కన్నెత్తి సూడటం లేదనే ఆరోపణలు వినపడు తున్నాయి.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వాటి నిర్వహణ సరిగాఉండేటట్లు చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.ఋపంచాయతీ వారు మరుగుదొడ్లు నిర్మించాలి. పొదిలి మేజర్ పంచాయతీ కావటం మరియు పట్టణం కావడంతో వివిధ వ్యాపారస్థులు,వివిధ పనులకోసం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు నిత్యం పొదిలి వస్తుంటారు. పొదిలి వచ్చే ప్రజలు మరుగుదొడ్లు లేక పోవడంతో కాలకృత్యాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పొదిలి విశ్వనాధపురం, చిన్న బస్టాండ్ సెంటర్లలో మరుగుదొడ్లు నిర్మించాలని పొదిలి మరియు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కోరుచున్నారు



## కితలంగి ఓటర్లకు అభినందనలు : సర్పంచ్ సుబ్బారావు.

**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** అల్లూరిసీతరామరాజు జిల్లా డుంబ్రిగుడ మండల కేంద్రం కితలంగి గ్రామ సర్పంచ్ ఒరబోయిన సుబ్బారావు సర్పంచ్ గా గెలిచి నేటితో నాలుగు సంవత్సరాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా పంచాయితి ప్రజలకు అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 17 నా కితలంగి పంచాయతీ ఓటరులు అందరు ఓటువేసి గెలిపించిన రోజు జీవితం లో మర్చి పోని ప్రత్యేకమైన రోజు. 2021 సంవత్సరం లో ఫిబ్రవరి 17 న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో డుంబ్రిగుడ మండలంకితలంగి గ్రామ పంచాయితీఅభివృద్ధి ఉద్యమానికి పట్టం గడుతూ. ప్రజలు భారీ మెజార్టీతో అఖండా విజయం సాధించి పెట్టిన రోజు. నేటితో 4 సంవత్సరాలు పూర్తి అయిన శుభ సందర్భంగా నన్ను ఓట్లు వేసి గెలిపించిన కితలంగి గ్రామ పంచాయతీ ప్రజలకు మరో మారు పాదాభివందనాలు తెలియజేస్తూ మునుముందు మరెన్నో సేవలు చేయుటకు మీ ఆధార అభిమానాలు నా పై ఉండాలని పంచాయతీ ప్రగతి పథంలోముందుండి నడిపించడానికి మీ సహాయ సహకారాలు అందించగలరని కోరుతున్నానన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్స్ ఎం పి టి సి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోవాలో ఎల్ ఐ సి సురేష్ దంపతులకు ఘన సత్కారం




**మాడుగుల అస్త్రం ప్రతినిధి :** సామాన్య ఎల్ ఐ సి ఏజెంట్ గా జీవనం ప్రారంభించి ప్రస్తుతం చీఫ్ ఇన్సూ రెన్స్ అల్ ఇండియా అడ్వజర్ గా వివిధ రాష్టాల్లో పేరు ప్రఖ్యాతలు గడించిన. పాలకుర్తి సురేష్ కుమార్. వరలక్ష్మి దంపతులకు అరుదైన గౌరవం దక్కింది. అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన పాలకుర్తి సురేష్ కుమార్.( ఎల్ ఐ సి) మొదటి నుండి అందరితో కలసి మెలసి వుంటూ. ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ఒక సామాన్య ఎల్ ఐ సి ఏజెంట్ గా. జీవనం ప్రారంభించి. కష్టించి పని చేస్తూ. ప్రజల్లో ఎల్ ఐ సి పై అవగాహన కల్పించి అధిక పాలసీలు చేయడంతో. ఎల్ ఐ సి రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. స్థానిక గ్రామానికి చెందిన సురేష్ కుమార్. పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నారు. ఆదివారం గోవాలో ఎల్ ఐ సి చీఫ్ అడ్వజర్ సమావేశానికి. హాజరైన సురేష్ కుమార్. వరలక్ష్మి దంపతులను. ఘనంగా సత్కారించారు. మూడు రాష్టాల జోనల్ మేనేజర్ పునిత్ శర్మ.మరియు కర్ణాటక రీజినల్ మేనేజర్ జయసింహాన్. ఆంధ్ర తెలంగాణ రాష్టాల రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్.ల చేతుల మీదుగా. సురేష్ కుమార్ దంపతులను సాలువ కప్పి ఘనంగా సత్కారించారు.ఇప్పటి అనేక రాష్టాల్లో సత్కారాలు అందుకున్న సురేష్ కుమార్ పలువురు అభినందిస్తున్నారు.

### వినూత్నంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

### పంట పొలాల్లో కేక్ కట్ చేసిన మహిళలు

**మఠంపల్లి: ఫిబ్రవరి 17 అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం రఘునాథ పాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా కూలీలు సోమవారం పంట పొలాల్లో కేక్ కట్ చేసి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . వినూత్నంగా పంట పొలాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మహిళలు తెలిపారు.



# మఠంపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మఠంపల్లి, ఫిబ్రవరి 17,అస్త్రం న్యూస్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో అదేవిధంగా పెదవీడులో మాజీ ఎం పి టి సి వెంకట్ రెడ్డి, యాతవాకిళ్ల లో మాజీ సర్పంచ్ కొలహలం లక్ష్మి నరసింహ రాజు కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ జన్మదినం జరుపుకోవడం సంతోషకరమని, వారు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలబెట్టారని వ్యవసాయం, సంక్షేమం అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, వారి హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగి వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం మన తెలంగాణలో ఏ ఒక్క సామాజిక వర్గాన్ని పట్టించుకోకుండా రైతుని, మహిళలని, విద్యార్థులని రైతు కూలీలను పేదవర్గాలని అందర్నీ విస్మరించారని అమలు గాని హామీలు ఇచ్చి గెలిచి నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చక పోగా వికృత చేష్టలు, బూతు పదజాలంతో రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఇస్లామత్ బాలాజీ నాయక్, డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొలహలం కృష్ణంరాజు, మాజీ ఎం పి టి సి లు భూక్య నాగు నాయక్, సైదమ్మ, మాజీ సర్పంచులు కే లక్ష్మీ నరసింహ రాజు, బేత వెంకటరెడ్డి,దాసరి విజయలక్ష్మి వెంకటరమణ, టీక్యా నాయక్, పాండు నాయక్, బేత శివారెడ్డి, భద్రంరాజు రామారావు, ఇరిగేల వెంకటరెడ్డి, యువ నాయకులు పరాశరం అయ్యప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య, కంబాల మురళి, హరిచంద్ర నాయక్, రాముడు, కుర్రి కాశయ్య, మాజీ ఉపసర్పంచ్ చిన్నపంగు రాజీవ్, ఆరల నాగరాజు, కస్తాల మట్టయ్య, ఆరాల వీరస్వామి, బాబు నాయక్, పేరం కొండలు, గుండెపంగు సురేష్, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## బోయినపల్లి మండలం కేంద్రం తో పాటు కొదురుపాకలో
# నీలోజి పల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 17):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు బోయినిపల్లి మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంతో పాటు కొదురుపాక నీలోజిపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మొక్కలు నాటి అభిమానాన్ని చాటుకున్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, హాజరై పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ నాయకులు కత్తెరపాక కొండయ్య,లు మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిపిన కేసీఆర్ ధీర్ఘాయుష్యుతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,తిరిగి మళ్లీ తెలంగాణా ముఖ్యమంత్రి



కావాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సింగిల్ విండో చైర్మన్ ల అధ్యక్షులు తీపి రెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగరాజు,నాయకులు గుంటి శంకర్, కొంకటి శేఖర్, మాజీ కో ఆప్షన్ అజ్జు,నల్లగొండ అనిల్ కుమార్, గంగ్గిపెల్లి రాజశేఖర్, బిఆర్ఎస్ నాయకులు.పాల్గొన్నారు.

# మాథ్స్ & సైన్స్ టాలెంట్ టెస్ట్ లో వీణాధరి విద్యార్థుల ప్రతిభ

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 17:** భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి గణితం మరియు సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచారు. ఆరో తరగతి విద్యార్థి ఎన్నం మన్విత రాష్ట్ర స్థాయిలో ఆరవ ర్యాంకు సాధించగా, నాలుగవ తరగతి విద్యార్థిని తిప్పర్తి శాంభవి మరియు మూడవ తరగతి విద్యార్థిని దీత్యశ్రీ లు జిల్లాస్థాయి మూడవ ర్యాంకు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. అదనంగా పదవ తరగతి విద్యార్థిని గజవెల్లి సాహితీ, 9వ తరగతి విద్యార్థి కూన సాత్విక్, ఏడవ తరగతి విద్యార్థి ఇ. సంతోష్, ఐదవ తరగతి విద్యార్థి కౌశిక్, నాలుగో తరగతి విద్యార్థి రిషిక్, మూడో తరగతి విద్యార్థి శ్రీమాన్ లు జిల్లా కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో అవార్డు ప్రధానోత్సవం జరిగింది. విద్యార్థులు తమ అవార్డులను, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ఏసీబీ పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి ఒక ఉన్నత స్థానంలో నిలవాలంటే సంబంధిత పోటీ పరీక్షలు రాయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల విద్యార్థులను భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షల పట్ల భయాన్ని తొలగించి, వారిలో



ఆత్మవిశ్వాసాన్ని నింపే ఆలోచనలతో పలు రకాల ఒలంపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను, ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలా పలువురు విద్యార్థులు జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం ఒక ఆనవాయితీగా మారిందన్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను మరియు ఉత్తమ అవార్డులు అందుకునేలా విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కరస్పాండెంట్ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పాటు, ఉపాధ్యాయులు, ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, దివ్య, సరిత, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com



# అంగనవాడి వర్కర్స్ & హెల్పర్స్ ధర్నా





**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** కొవ్వూరు పట్టణంగత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు సిహెచ్. పుష్ప అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సుందర్ బాబు మాట్లాడుతూ గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాదయాత్ర సందర్భంలో అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకపోవడంతో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు చారిత్రాత్మకమైన పోరాటం చేపట్టారని,సుదీర్ఘ పోరాట సందర్భంలో జులైలో వేతనాలు పెంచుతామని అలాగే మరో పదకొండు డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇచ్చారని తెలిపారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మినిట్స్ కాపీ హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక దఫాలుగా మంత్రుల నుండి ముఖ్యమంత్రి వరకు విన్నవించుకున్నామని, కాని నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ 2019 నుండి ఈనాటి వరకు అంగన్వాడి కార్మికుల జీతాలు పెరగలేదని కానీ వారిపై ప్రభుత్వ అనేక రకాలుగా యాప్ పేర్లతో, నూతన విధానాలతో పని భారాలు పెంచుతుందే తప్ప వారి ఆర్థిక కష్టాలు మాత్రం గుర్తించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలు గ్రాడ్యుటీకి అర్హులేనని 2022 లోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పు అనుగుణంగా చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టోలో అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు పూర్తిగా విస్మరించారని అన్నారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్%ు% హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యంబ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ప్రభుత్వం 7వేల రూపాయలు వేతనం వస్తున్న అంగన్వాడీలకు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడి మరణనంతరం దహన కార్యక్రమాలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని మినిట్స్ కాపీలో ఉన్నప్పటికీ, దానిని ఏదో గొప్పగా అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం చెప్పుకోగ కేవలం 15 వేల రూపాయలు మాత్రమే అందివ్వడం దుర్మార్గమని, పేదలకు ఇచ్చే పరిహారంలో కూడా ఐదు వేల రూపాయలు తగ్గించివ్వడమంటే ప్రభుత్వం ఏస్థాయిలో దిగజారుతుందో అర్థమవుతుందని అన్నారు. కావున పెండింగ్లో ఉన్న సెంటర్ బిల్లులు, టిఏ బిల్లులు, ఈవెంట్ బిల్లులు రెండు సంవత్సరాల నుంచి రాకుండా నిలిచిపోయాయని వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రానున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి సమస్యలపై చర్చించాలని, అంగన్వాడిల జీతాలు పెంచాలి, మినీలకు జీవోలు విడుదల చేయాలి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొవ్వూరు సిడిపిఓ మమ్మీకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమానికి సిహెచ్ మాణిక్యంబ సిహెచ్ పుష్ప వి శ్రీదేవి ఎన్ శాంతి కుమారి నరసింహంబ పి సి హెచ్ బ్రహ్మమ్మ పి విజయ కుమారి భవాని జి సుశీల కె లక్ష్మి ఏ శ్రీదేవి జి సుజాత జి గౌతమి పి భాస్కరంలు నాయకత్వం వహించారు - సిహెచ్.మాణిక్యాంబ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు

## నేడు రంపచోడవరంలో అల్లూరి జిల్లా కలెక్టర్

**పాడేరు, అస్త్రం ప్రతినిధి:** ఈ నెల 18 న మంగళవారం జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ రంపచోడవరం లో అందుబాటులో ఉంటారు. అదేవిదంగా 19న చింతూరు లో అందుబాటులో ఉంటారు. 18 న రంపచోడవరం ఐటిడిఎ లో 19 న చింతూరు ఐటిడిఎ లో వివిధ శాఖల పని తీరును సమీక్షస్తారు. పోలవరం ముంపు గ్రామాల భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, తదితర అంశాల పై సమీక్షలు నిర్వహిస్తారు.

## గాం గంటం దొర వారసులకు సొంతింటి కల

### సాకారం చేసిన క్షత్రియ సేవ సమితి



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అనుచరుడైన గాం గంటం దొర కుటుంబీకులకు ఎట్టకేలకు క్షత్రియ సేవాసమితి ద్వారా 3.5 కోట్లతో పక్కా ఇల్లు సమకూరాయి. నేటి ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా స్వతంత్ర పోరులో అల్లూరి సీతారామరాజు తో కలిసి గాం గంటం దొర, మల్లు దొర పోరాటం చేశారు. బ్రిటిష్ తెల్ల దొరలపై జరిగిన పోరులో గంటం దొర వీరమరణం పొందారు వీరి వారసులను పాలకులు పట్టించుకోలేదు. దశాబ్దాల తరబడి పూరి పాకలలో నివాసం ఉంటూ కాలం వెళ్ళబుచ్చారు. వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నేతలు పరామర్శలు చేసి హామీలు ఇచ్చారు తప్పితే సాయం చేసిన దాఖలాలు లేవు. క్షత్రియ సేవాసమితి చొరవ తీసుకుని నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ యాజమాన్యం అల్లూరి వెంకట సత్యనారాయణ మూర్తి ఎన్ సిసి చైర్మన్ దుర్గాప్రసాద్, దాట్ల సూర్యనారాయణ రాజు 3.5 కోట్లతో లంక వీధి సమీపంలోని ప్రభుత్వ భూములో రెండు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించింది. జిల్లా కలెక్టర్ సహకారం తీసుకొని భవనాలకు విద్యుత్ వెలుగులు అనుమతులు ఇప్పించారు. అలాగే సోమవారం జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా గృహ ప్రారంభోత్సవంతో పాటు అల్లూరి గంటం దొర విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ క్షత్రియ సేవా సమితి సభ్యులకు పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. గంటం దొర వారసులైన 11 కుటుంబాలకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వసంత్ర పోరాటంలో వీర మరణం పొందిన మన్యం వీరుల చరిత్రలను పొందిపరిచి పాఠ్య అంశాలలో ప్రచురించి నేటి తరానికి మన్యం స్వాతంత్ర చరిత్రను తెలియపరుచుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి కొయ్యూరు మండల స్థాయి అధికారులు తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్, ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్, ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్,పి ఆర్ జె ఈ రామకృష్ణ, కొయ్యూరు సీ ఐ వెంకటరమణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ మంత్రి లోకేష్ ను కలిసిన జనసేన నేత



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి:** రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని దేవరాపల్లి మండల జనసేన అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన దేవరాపల్లి మండలంలోని విద్యా రంగానికి సంబంధించిన సమస్యలను ఆయన దృష్టి తీసుకెళ్లారు. అంతేకాకుండా మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జనసేన జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహకారంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కూడా కలిశారు.

# జర్నలిస్టుల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

### పాత్రికేయుల కోసం సమగ్ర చట్టం చేయాల్సిందే
### విశాఖలో కదంతొక్కిన జర్నలిస్టులు
### డీఐజీ కి వినతిపత్రం అందజేత







**విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల రక్షణ బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదేనని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి(ఎన్ఎజె) గంట్ల శ్రీనుబాబు కోరారు. పాత్రికేయుల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా చట్టం చేయాలని, రెండు దశాబ్ధాలుగా పాత్రికేయ సంఘాలు కోరుతున్నాయన్నారు. విజయనగరం జిల్లా మక్కువ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ మల్వాడా రామారావుపై అక్కడ టీడీపీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు దాడి చేయడంతో పాటు, రామారావును చంపుతానని బెదిరంచడంతో సోమవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డీఐజీలు, కమిషనర్లు, కలెక్టర్లుకు స్థానిక నాయకత్వాలు వినతిపత్రాలు అందజేశాయి. రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు విశాఖలో కూడా విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి కార్యాలయంలో జర్నలిస్టులంతా కార్యాలయం మేనేజర్ సూర్యారావు, సీసీ గణేష్లను కలసి వినతిపత్రం అందించారు. అంతకు ముందు ఏయూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు అందించి, అక్కడి నుంచి జర్నలిస్టులంతా ర్యాలీగా డీఐజీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను కాపాడాలని, అలాగే దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని , జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మీడియాతో మాట్లాడుతూ నేటి తరం నాయకులు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి అపార అనుభవం ఉన్న నాయకులను చూసి ఎంతో నేర్చుకోవాలన్నారు. ఎదిగే కొద్ది ఒదిగి ఉండాలని, అలా కాకుండా జర్నలిస్టులను చంపుతానని బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మధుసూధనరావు మాట్లాడుతూ ప్రజాశక్తి పాత్రికేయుడు రామారావుపై దాడి చేసి బెదిరించిన వేణుగోపాల్ నాయుడును తక్షణమే అరెస్టు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరింతగా ఆందోళన చేసేందుకు తాము సిద్దమన్నారు. ఫెడరేషన్ అర్బన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాడ్కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఇరోతి ఈశ్వరరావు, కె. మధన్,ఉపాధ్యక్షుడు మళ్ల దేవత్రినాధ్, నాయుడు, ఏపియూడబ్ల్యూజె అర్బన్ కార్యదర్శి ఆర్, రామచంద్రరావు, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్, ప్రజాశక్తి సీనియర్ పాత్రికేయులు అప్పలనాయుడు, వెంకటేష్,ఫెడరేషన్, బ్రాడ్కాస్ట్ సభ్యులు కె.అప్పలనాయుడు, సత్యనారాయణ, పి.వెంకట్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, నగేష్బాబు, కృష్ణమూర్తి, రామకృష్ణ, పి.సతీష్బాబు, కిషోర్, రాజేష్, శ్రీలత అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, జర్నలిస్టుల అందించిన వినతిపత్రాన్ని అధికారులు పరిశీలించారు. తక్షణమే డీఐజీ గోపినాథ్జెట్టి దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

7
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 18-2-2025



# ఏళ్ల తరబడి నివసిస్తున్నాం ఇళ్ల స్థలాలు ఇప్పించండి

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బాధితులు

**ఎలమంచిలి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఏళ్ల తరబడి నివసిస్తున్న తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ బాధితులు సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోగల 23వ వార్డు రైల్వే గేట్ దగ్గర ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రక్కన సుమారు 25 దేళ్ల నుండి 35 కుటుంబాలు నివాసముంటున్నారు.అయితే వీరిలో తొమ్మిది మందికి మాత్రమే ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వ హౌసింగ్ స్కీము సైతం కేటాయించారు. మిగిలిన 26 కుటుంబాలకు ప్రభుత్వం పట్టించుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి మేము నివసించే ప్రాంతాన్ని కొలిచి మాకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణానికి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ యలమంచిలి తాహసిల్దారు కార్యాలయానికి చేరి డిప్యూటీ తాహాసిల్దార్ కి వినతిపత్రాన్ని అందజేశారు. దరఖాస్తు పరిశీలించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారు నివసించే ప్రాంతంలో వారికి ఇల్లు పట్టాలు మంజూరు చేయవలసిందిగా పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, టౌన్ సెక్రెటరీ ఆడారి రమణబాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి బోద్ధపు రమణ కోరారు.

# సెయింట్ ఆన్స్ పాఠశాలలో ర్యాగింగ్ కలకలంపై జిల్లా కలెక్టర్ సీరియస్

### వార్డెన్ పై వేటు- హాస్టల్ నుండి బోర్డర్ల తొలగింపు



**పాడేరు, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థినిపై ముగ్గురు పదవ తరగతి విద్యార్థినిలు తమపై తప్పుడు ఫిర్యాదు చేశారని విద్యార్థినిని కొట్టినట్లు వివిధ మాధ్యమాలలో ప్రసారమైన వార్తకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ వెంటనే స్పందించి విచారణ జరపాలని డీఈవో పి బ్రహ్మాజీరావును ఆదేశించారు. డీఈవో ఆదేశాల మేరకు ఎంఈఓ విశ్వ ప్రసాద్ విచారణ జరిపి నివేదిక అందించారు. ఆ నివేదిక ఆధారంగా వసతి గృహం నిర్వాహకురాలైన శ్రావ్యను విధుల నుండి తొలగించారు. అదేవిధంగా ముగ్గురు బోర్డర్లను వసతి గృహం నుండి తొలగించి ఇళ్లకు పంపించవేశారు.





# అంగరంగ వైభముగా అప్పన్న స్వామి వారి నిత్య కల్యాణం

**సింహాచలం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు.నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.





# ప్రకృతి వ్యవసాయం ప్రజా ఆరోగ్యానికి దోహదం

### ఎస్ఆర్పి దేముళ్ళు

**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన ప్రకృతి వ్యవసాయ పంటలను వినియోగిస్తే ప్రజారోగ్యం పరిపూర్ణంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయం స్టేట్ రిసోర్స్ పర్సన్ దేముళ్ళు అన్నారు.మండలంలోని ఖండి వరం లో సురెడ్డి చినమ్మలు అనే మహిళా రైతు సాగుచేసిన గుళిరాగి పంటను ఎస్ఆర్పి సోమవారం పరిశీలించారు.ఈ మహిళ రైతు 2020 నుండి పండించినటువంటి ఎకరా పొలంలో పిఎండిఎస్ ( నవధాన్యాలు) వేయడం జరుగుతుందన్నారు. పప్పు ధాన్యలు,నూనెగింజలు, చిరుదన్యాలు,సుగంధ్ర ద్రవ్యాలు,పచ్చిరొట్ట ఎరువులు,కూరగాయలు, ఆకుకూరలు నవధాన్యాలు వేసినప్పటినుంచి తన పొలంలో కలుపు చాలా తక్కువగా ఉందని.ఎరువుల వాడకం తగ్గిందని, భూమి నీటిని నిల్వ చేయించుకునేటటువంటి సామర్థ్యం పెరిగిందని. తన భూమిలో ఎల్లప్పుడు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న అన్నారు. ప్రతి పంటలు ప్రధాన పంటలతో పాటు అంతర్ పంటలు కూడా ఎల్లప్పుడూ ఉంటాయని. అంతర పంటల నుండి తీసుకున్న ఆదాయంతో ప్రధాన పంటకు అయ్యే ఖర్చును పెట్టుకుంటున్నామన్నారు. ఇంటి ఖర్చులు నిమిత్తం ఈ కూరగాయలు ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులకు తెలియజేశారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ ప్రకృతి సాగుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎఫ్ఏ నాగమణి. ఎం టి నాయుడుబాబు. వాసు, ఎల్ టుశ్రీరామమూర్తి పాల్గొన్నారు.

# డుంబ్రిగుడ లో ఓటరుకు వందనం కార్యక్రమం



### ఎమ్మెల్సీ ఏ పి టి ఎఫ్ రఘువర్మ కోసం ప్రచారం

**డుంబ్రిగుడ : అస్త్రం ప్రతినిధి:** ఏ పి టి ఎఫ్ బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పాకాలపాటి, రఘువర్మ గెలుపు కోసం ఏ పి టి ఎఫ్ కార్యదర్శి రామారావు మాస్టర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏ పి టి ఎఫ్ కార్యదర్శి రామారావు మాస్టర్ ఓటరుకు వందనం కార్యక్రమం భాగంగా డుంబ్రిగుడ మండల పరిధిలో ఉన్న వివిధ హైస్కూల్స్ సందర్శించి ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన శ్రీ పాకాల పాటి రఘువర్మ ఏడో నెంబర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నమూనా బ్యాలెట్ పత్రాలను ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మిత్రసంఘమైన డి టి ఎఫ్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ జి వికాస్ మాస్టర్ మాట్లాడుతూ చట్టసభలలో ప్రవేశించి ఉపాధ్యాయుల ఉద్యమానికి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సహకరించవలసిన ఎమ్మెల్సీలు చాలామంది ప్రభుత్వానికి తొత్తులుగామారిపోతున్నరన్నారు, ఉపాధ్యాయ,విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో గాని,ఎదిరించి పోరాడడం లో గానీ చతికల పడుతున్నారు ప్రభుత్వం దగ్గర మెప్పు కోసం, పేరు కోసం ప్రలోభాలకు గురై మన ఉద్యమాన్ని తాకట్టు పెట్టిన ఎంతోమంది ఎమ్మెల్సీలను గతంలో మనం చూసాం. ప్రభుత్వం తీసుకునే అసంబద్ధ నిర్ణయాలను ప్రశ్నించకుండావిద్యా వ్యతిరేక విధానాల విషయంలోప్రభుత్వంతో గాని పరిస్థితితో రాజీ పడకుండా ప్రభుత్వ విద్యను సంరక్షించే ఉద్యమాల్లో ఉపాధ్యాయ హక్కులను కాపాడే ప్రయత్నంలో ఎప్పుడు ముందుంటారన్నారు, కాబట్టి ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం బోధ నేతర పనులు రద్దు కోసం మన హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ విద్య పరిరక్షించబడడం కోసంసామాజిక స్పృహతో పాఠశాల విద్యను కాపాడుకునే దిశగా ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏ పి టి ఎఫ్ బలపరిచిన అభ్యర్థిగా పాకాలపాటి రఘువర్మ అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఏడో ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా ఉపాధ్యాయులను అభ్యర్థిస్తున్నామన్నారు,

ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ బొబ్బిలి మాస్టర్,బి శ్రీరాములు,మాస్టర్, జ్యోతి మేడం, , డుంబ్రిగుడ మండల ఏ పి టి ఎఫ్ నాయకులు, హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 18-2-2025

# నోటీసులు సరే చర్యలో మరి

## నోటీసులుఅతికించి చేతులు దులుపుకున్న రెవెన్యూ అధికారులు

## ఒంటరిగా గిరిజన మహిళ నిరాహార దీక్ష

## ఆదివాసి మహిళకు ఏమైనా జరిగితే రెవెన్యూ అధికారులదే బాధ్యత

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధా కృష్ణ






**పాడేరు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** హుకుంపేట మెయిన్ రోడ్ లో ఒక ఆదివాసి మహిళ గంపరాయి బాలప్రభ తన తండ్రి సంపాదించిన వారసత్వ భూమి. ఆదివాసేతరుల( ఆక్రమించుకున్న) అన్యాక్రాంతమైన తన భూమి ఇప్పించాలని నివాసం ముందే తన చంటి బిడ్డని ఎత్తుకొని 22 రోజులుగా రాత్రి పగలు అక్కడే ఉంటూ నిరాహార దీక్షలు చేపడుతున్న రెవెన్యూ అధికారులకు కనీసం చీమకుట్టినట్లుగా కూడా లేకపోవడం చాలా దుర్మార్గం. బాలప్రభ నిరాహార దీక్షలు చేపడుతూ 15 రోజులు గడిస్తే గాని, నోటీసులు అంటించలేని హుకుంపేట రెవెన్యూ అధికారులు. రెవెన్యూ అధికారులు తీరు చూస్తుంటే చాలా వింతగా కనిపిస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు ఆ ఇల్లును ముందు నోటీసులు అతికించారు , ప్రభుత్వ భూమి దగ్గర ఒక ఆదివాసేతరుడు ఇల్లు నిర్మించుకున్నప్పుడు ఎందుకు సీజ్ చేయలేకపోతున్నారో? ఆదివాసి సమాజానికి రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఒక మహిళ ఒంటరిగా తన చంటి బిడ్డని ఎత్తుకొని రాత్రి పగలు తేడా లేకుండా నిరాహార దీక్షలు చేపడుతుంటే రెవెన్యూ అధికారులు స్పందించకుండా కాలయాపన చేయడం సరైనది కాదని, ఒంటరిగా నిరాహార దీక్షలు చేపడుతున్న బాలప్రభా అనే ఆదివాసి మహిళకు ఏం జరిగినా హుకుంపేట రెవిన్యూ అధికారులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని వారు అన్నారు. అధికారుల తీరుపై ఉద్యమం మరింత ఉద్రిక్తం చేయడానికి తాము కూడా సహకరిస్తామని ఆంధ్రప్రదేశ్ గిరిజన జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు.



# దేవరాపల్లిలో క్రాష్ ప్రోగ్రాం ప్రారంభం

## వేసవిలో అత్యవసర బోర్లు మరమ్మతులకు ప్రణాళిక సిద్ధం

## ఎంపీడీఓ ఎం.వి సువర్ణ రాజు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలో రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని ఏ గ్రామంలో కూడా త్రాగు నీటి సమస్య లేకుండా ముందస్తు ఏర్పాట్లలో భాగంగా క్రాష్ ప్రోగ్రాం ప్రారంభించడం జరిగిందని ఎంపీడీఓ ఎం.వి సువర్ణ రాజు అన్నారు. దీని ద్వారా మండలంలో ఉన్న అన్ని హ్యాండ్ పంప్ లను పరిశీలించి రిపేర్ ఉన్న హ్యాండ్ పంప్ లనుబోర్ మోనిక్స్ సహాయంతో మరమత్తులు చేయడంజరుగుతుందన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆర్.బ్ల్యూ. ఎస్ ఏ.ఈ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో సువర్ణరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని త్రాగునీటి పథకాలు పనిచేసే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ లో భాగంగా 150 పనులకు గాను 96 పనులను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. దేవరాపల్లిమండలంలో గల 27 పంచాయితీలలో 96 గ్రామాలలో 65 గ్రామాలకు గాను ఇంటింటి కొళాయిలు ఇవ్వడం జరిగింది. మిగతా గ్రామాలకు కూడా పనులు సత్వరమే పూర్తిచేసుకుని ఇంటింటి కొళాయిలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్రాగునీటి రక్షిత మంచినీటి పథకాల వద్ద క్లోరినేషన్ చేయడం కోసం ప్రతీ వాటర్ ట్యాంకు వద్ద ఆటోమేటిక్ క్లోరినేషన్ పద్ధతిని అవలంబించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మీనారాయణ, బోర్ మెకానిక్ లు గంగాధర్, జగన్నాథం, నాయుడు బాబు, దేముళ్ళు ఉన్నారు.

# మండల కేంద్రం లో ప్రారంభమైన పిసా శిక్షణ తరగతులు



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** కొయ్యూరు మండలంలో షెడ్యూల్ ప్రకారంగా జరగబోవు పిసా శిక్షణ తరగతులలో భాగంగా రెండు బ్యాచ్లకు ( మండల్ లెవెల్ అఫీషియల్స్ పంచాయతీ సెక్రెటరీ లు, సచివాలయ సిబ్బంది) 199 మందికీ గాను 186 హాజరయ్యారు, ఏ పీ ఏస్ ఐ రఆర్ డి పీ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ మరోసారి ఈ శిక్షణ తరగతుల పర్యవేక్షణ కోసమే, కొయ్యూరు మండల పరిధిలో పిసా శిక్షణ తరగతులు జరుగుతున్న రెండు సమావేశ కేంద్రాలను సందర్శించిన అనంతరం, సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ శాఖ మండల లెవెల్ రెవెన్యూ అధికారులు, ఈ శిక్షణ తరగతులు శ్రద్ధగా అన్ని తెలుసుకొని, తదుపరి షెడ్యూల్ ఏరియా పరిధిలో అందరి ప్రజలకు పిసా చట్టాల దృఢత్వం కల్పించే విధంగా, ఫీల్డ్ లెవెల్ ఫంక్షనరీస్ అందరు శిక్షణలో అన్ని తెలుసుకొని ఉండాలని తెలియపరిచారు, అనంతరం షెడ్యూల్ ప్రకారంగా కొయ్యూరు మండలం పరిధిలో ఉన్న అన్ని పంచాయతీలలో స్వయం సహాయక సంఘాలలో షెడ్యూల్ ప్రకారంగా హాజరవ్వాల్సిన పంచాయతీ పరిధి ప్రతి స్వయం సహాయక సంఘం నుంచి ఒకరు తప్పకుండా హాజరవ్వాలని , కొయ్యూరు మండల ఏపీఎం వెలుగు సిబ్బంది కిఆదేశించారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయి బాబా 17వ ఆలయ వార్షికోత్సవం



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** మండలలోని సింగవరం గ్రామము లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 17వ వార్షకోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆద్వర్యం లో ఘనంగ నిర్వహించారు. సాయిబాబా గుడి అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు వెంకటేశ్వరరావు, జలుమూరు నాగేశ్వరావు, గణబాబు, గిరిబాబు పాల్గొన్నారు.




# కాశీపురం విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులను (టీ షర్ట్ లు) పంపిణీ చేశారు. కాశీపురం ఉన్నత పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు తాతయ్య స్వర్గీయ ఆదిరెడ్డి సత్యం జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థినీ, విద్యార్థులకు 5 వేల రూపాయలు విలువ చేసే ఏకరూప క్రీడా దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.బి.టి సుందరి, కాశీపురం గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి చేతుల మీదగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ ఆదిరెడ్డి సత్యం కుమారుడైన ఆదిరెడ్డి నాయుడుని పాఠశాల ప్రధానోపాధ్యాయిని అభినందించారు. ఇకపైన కూడా మీ సహాయ సహకారాలు పాఠశాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జి.సుజాత, రాము, సత్యవతి, సూర్య, కొటాన రాంబాబు మాస్టారు పాల్గొన్నారు.

# ఈనెల 26న మల్లన్న స్వామి తీర్థ మహోత్సవం

## చైర్మన్ కొర్ర, స్వామి.

## కొండకోనల్లో కొలువైన మల్లన్న స్వామి ఆలయం

## ఎత్తయిన కొండల నుంచి జారుతున్న జలపాతం.



**అనంతగిరి అస్త్రం ప్రతినిధి:** మండలంలోని గుమ్మకోట పంచాయతీ సంకుపర్తి గ్రామ పరిధిలో కొలువైన శ్రీ మల్లన్న స్వామి వారి ఆలయం వద్ద ఈనెల 26 న జరగబోయే మహాశివరాత్రి మహోత్సవాలను యావన్మంది భక్తులు తరలి రావాలని మల్లేశ్వర స్వామి ఆలయచైర్మన్ %ద% టిడిపి సీనియర్ నాయకులు కొర్ర ,స్వామి భక్తులను పిలుపునిచ్చారు. అదేవిధంగా కొండ శిఖరం పై వెలసిన ఉన్న మల్లన్న స్వామి ఆలయంకు ఆనుకునీ ఎత్తైన కొండల నుండి జారుతున్న భారీ జలపాతము కనువిందు చేస్తుందని ఆ జలపాతాన్ని భక్తులు సందర్శించ వచ్చని తెలిపారు. అదేవిధంగా గుమ్మకోట గ్రామ పరిధిలో నిర్మించిన మల్లన్న స్వామి గుడి వద్ద అన్నసంతర్పణ, మజ్జిగ పంపిణీ జరుగుతుందని భక్తులు స్వీకరించ గలరని అలాగే గుడి వద్దకు వెళ్లడానికి రోడ్డు మరమ్మతులు కూడా చేపట్టామని తెలిపారు.

# హోమ్ కంపోస్ట్ ద్వారా మేలురకమైన పంటలు పండించవచ్చు

## ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** చెత్త నుంచి తయారు చేసిన సంపద (ఎరువు)ను వేసి ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవచ్చని ఎంపీడీవో ఏం. వి సువర్ణరాజు అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం దేవరాపల్లి-2, 3 గ్రామైక్య సంఘాలతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఇంటిని కిచెన్ గార్డెన్ గా మార్చుకొని అందులో ఆకుకూరలు, కాయగూరలు, తీగజాతి మొక్కలు, దుంప జాతి మొక్కలను పెంచుకొని క్రిమిసంహారిక మందులు వాడకుండా ఇంటి వద్ద ఉపయోగిస్తున్న చెత్తను, వాడిన నీరు ద్వారా సంపదను (హోమ్ కంపోస్ట్ ) తయారు చేసుకోవాలని సూచించారు. పెరటిలో పెంచుతున్న మొక్కలకు (వర్మీ కంపోస్ట్) వేయడం వలన మంచి మేలురకమైన ఆరోగ్య వంతమైన కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవచ్చునన్నారు. స్థానిక వెలుగు ఏపిఎం




ఎస్. ప్రభాకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఎల్. వై కాంతమ్మ, ఉపాధి హామీ పథకం ఏపీవో బి. చంద్రకళ,వెలుగు సీసీ గౌరీశ్వర్, విఓఎ లు సృజన, వెంకటలక్ష్మి, వివో కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.